ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## వేలంలో 56వేలు ధర పలికిన వినాయకుని లడ్డు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



సోమిరెడ్డి పల్లి లో వినాయకుడు లడ్డు వేలం పాట ను పోచ%శీ%రెడ్డి మంగమ్మ గారి పెద్ద సుబ్బిరెడ్డి 56000 వేల రూపాయల కు పాట పాడి దక్కించుకున్నారు,, ధన మాలను 27000 వేల రూపాయలకు చవ్వా సుబ్బిరెడ్డి పాట పాడి దక్కించుకున్నారు,, కలశం చెంబు ను 2700 వేల రూపాయల కు పాట పాడి ఉప్పతి ట్రైలర్ చలపతి పాట పాడి దక్కించుకున్నారు,, చెరుకు గడలు వేలం లో 1600 వందల రూపాయల కు ఇరగదిండ్ల భాను పాట పాడి దక్కించుకున్నారు, అలాగే వినాయక చవితికి సహకరించిన ఉభయ దాతలకు కమిటీ సభ్యులు సన్మానం చేశారు.

## వినాయక మండపంలో వేలం పాటలు...

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా, బ్రహ్మంగారి మట్టం మండలం, గొడ్లవీడు గ్రామం లో వినాయక చవితి ఉత్సవంలో భాగంగా ఈ రోజు జరిగినటువంటి వేలం లో వినాయక చెరుకు గడలను వేలం పాట-ద్వారా 18000- లకు కొండా రామసుబ్బారెడ్డి సొంతం చేసుకున్నారు.వినాయక స్వామి ఠ10 రూపాయల నోట్లు దండను పాట-27000-లకు సిద్దు రామిరెడ్డి వేలంపాటలో అత్యధిక పాట పాడి నోట్ల దండను సొంతం చేసుకున్నారు.
వినాయక స్వామి కుంకుమ భరణి పాట-48000 లకు- పాడిలిపుల్లలచెరువు లీలావతి సొంతం చేసుకున్నారు. వినాయక స్వామి లికలశం చెంబు వేలం పాట-పాడి 80000 లకు- లికనుపర్తి చంద్రశేఖర్ రెడ్డి దక్కించుకున్నారు.వినాయక స్వామి లడ్డు వేలం పాట -152000లకు- కనపర్తి చిన్న సిద్దయ్య గారి చెన్నారెడ్డి కొడుకు సిద్దేశ్వర్ రెడ్డి పాట పాడి దక్కించుకున్నారు.

## వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్)**





సాయి బాబా గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం దగ్గర శుక్రవారం మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ , మాజీ కే డి సి సి చైర్మన్ రామచంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.వినాయక చవితి భాగంగా స్వామివారి లడ్డూను పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కలిసి బహిరంగ వేలంపాటను నిర్వహించారు.నిమజ్జనం కార్యక్రమంలో మహిళలు కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించారు.
కార్యక్రమంలో ఆస్పరి నరేంద్ర ,మేనేజర్ వెంకటేశు , పులి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వీఆర్ఏ తలారి లక్ష్మన్న మృతి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామం వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న తలారి లక్ష్మన్న (56) అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు మృతి చెందాడు.గత 30 సంవత్సరాల నుండి రెవెన్యూ శాఖ నందు వీఆర్ఏగా సేవలందిస్తున్నారు. తలారి లక్ష్మన్న మృతి పట్ల తుగ్గలి తహసిల్దార్ రవి,ఆర్ఐ వెంకట్ రాముడు ఉప్పర్లపల్లి గ్రామానికి చేరుకొని తలారి లక్ష్మన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మండల పరిధిలోని గల వీఆర్వోలు,వీఆర్ఏలు సంతాపం వ్యక్తం చేశారు.అదేవిధంగా ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,నీలా ప్రసాద్,నీలా మనోహర్,విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి లు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.తలారి లక్ష్మన్నకు ఇద్దరు కుమారులు కలరు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ రాజేశ్వరి, వీఆర్ఏ రమేష్,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి




తుగ్గలి:ఉదయం న్యూస్: తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె ఎస్సీ కాలనీ నుండి బేతాపల్లె గ్రామానికి వెళ్లే మట్టిరోడ్డు గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతింది.దెబ్బతిన్న మట్టి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు, సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి లు శుక్రవారం రోజున ఉప్పర్లపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఉప్పర్లపల్లి గ్రామ సచివాలయ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.మట్టిరోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున అధికారులు త్రుతగతిన స్పందించి మట్టిరోడ్డుకు మరమ్మత్తులు చేపించాలనే వారు సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మదనంతపురం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**మద్దికేర:ఉదయం న్యూస్:**

మద్దికేర మండల మదనంతపురం గ్రామంలో శుక్రవారం టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాగిణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, మధుమేహం,రక్త పోటు ఉన్నవారు పొగాకు మరియు మద్యానికి అలవాటు ఉన్నవారు,60 సంవత్సరాలు పైబడిన వారు,క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీబీని ఓడించాలని టిబిని దేశం నుంచి పారదొలాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ప్రజలకు ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,క్షయ పర్యవేక్షకులు వీరన్న, మమత,హెల్త్ ప్రొవైడర్ స్వాతి,ఆరోగ్య సిబ్బంది బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లంబోదర నీకు సెలవు

**ఊరేగింపుగా వైకుంఠ వాసనికి వెళ్లిన గణనాథులు**

**దారి పొడవునా గణనాథులకు ప్రత్యేక పూజలు**

**మొక్కులు తీర్చుకున్న కూటమి మరియు వైసిపి నాయకులు**

**కౌతాళం ఉదయం న్యూస్ :**



మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా బుధవారం కొలువు తీరిన గణనాథులకు మూడు రోజులు ప్రత్యేక పూజలు ప్రత్యేక పాటలు ప్రత్యేక భజనలు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు ఎన్నో ఎన్నెన్నో భక్తులు నిర్వహించారు. శుక్రవారం మూడవ రోజున బుజ్జ గణపయ్య కూటమి నాయకులు మరియు వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం గణనాథులకు ఇక సెలవు అంటూ ట్రాక్టర్లలో విగ్రహాలు పెట్టు కొని జగద్గురు ఖాదర్ లింగ స్వామి వారి దర్గా నుంచి ప్రారంభమై బిస్మిల్లా సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ మీదుగా ఊరేగింపుగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో భక్తి పాటలు డీజే లు నృత్య పాటలు గ్రామ ప్రజలకు ఎంతో ఆకర్షించాయి.అనంతరం రాజనగర్ క్యాంపు మీదుగా కేసీ కెనాల్ లో గణనాథులను ప్రత్యేక పూజలు చేసి కాలువలు వదిలివేశారు ఇక సెలవు అంటూ లంబోదారా బొజ్జ గణపయ్య అంటూ నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కస్తూరిబా గాంధీ బాల బాలికల పాఠశాలలో బొజ్జ గణపయ్యను ప్రత్యేక పూజలు నిర్వహించి పక్కనే ఉన్న బావిలో ఊరేగింపుగా వెళ్లి వదిలి వేశారు. భారీగా గణనాథులు ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కేసీ కెనాల్ దగ్గర మండల నాయకులు ప్రహ్లాద చారి సర్పంచ్ పాల్ దినకర్ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. వచ్చిన భక్తులకు పులిహూర ప్యాకెట్లు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు.



## పొన్నం సత్తయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15 వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద వారి సోదరులు పొన్నం అశోక్ గౌడ్,పొన్నం రవిచంద్ర గౌడ్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,ఇతర ముఖ్య నాయకులు , అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ అభిమానులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## గురజాల కోర్టులో గణేష్ మండపం ఏర్పాటు

**గణేష్ ని దర్శించుకున్న న్యాయవాది కుమారస్వామి**



**గురజాల, ఉదయం న్యూస్, ఆగస్టు 29 :**

గురజాల కోర్టు ఆవరణలో మొదటి సారిగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండపం లోని శ్రీ వరసిద్ధి వినాయకుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమదన. కుమారస్వామి దర్శించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ, గురజాల కోర్టు లో మొదటిసారిగా వినాయకుని మండపం ను ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ గురజాల ప్రెసిడెంట్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ను అభినదించిన్నారు. ఈ కార్యక్రమం లో తోటి న్యాయవాది చల్లా. తిరుమలేశ్వరావు మరియు మిగతా న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లోనూ మేటిగా రాణించాలి




**రాయచోటి ,ఆగస్టు 30: (ఉదయం ప్రతినిధి)**

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ మేటిగా రాణించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఆకాంక్షించారు.శుక్రవారంఅన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రఖ్యాత హాకీ ప్లేయర్ మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఐఏఎస్, కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గౌస్ బాషా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో ఆమె మాట్లాడుతూమేజర్ ద్యాన్ చంద్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచి, శారీరకంగా మరియు మానసికంగా అభివృద్ధి చెందాలి అని సూచించారు. అనంతరం జిల్లా స్థాయి క్రీడాకారులకు మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు ను అన్నమయ్య జిల్లా క్రీడాభివృద్ధి శాఖ తరఫున సబ్ కలెక్టర్ అందజేశారు.కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ద్యాన్ చంద్ గొప్ప హాకీ క్రీడాకారుడే కాకుండా గొప్ప దేశభక్తుడు అని ఆయన నాయకత్వంలో భారత్ వరుసగా మూడు సార్లు ఒలింపిక్స్ పోటీల్లో ప్రపంచ హాకీ విజేతగా నిలిచింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్. గౌస్ బాష, ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొందరు వ్యక్తులు మా ఆశ్రమానికి చెడ్డ పేరు తెస్తున్నారు

**ఆశ్రమం నిర్వాహకురాలు షేక్ జమీల వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 29 :**



మాకు చెందిన సాయి మదర్ థెరీసా అనాథ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం పేరిట కొంతమంది వ్యక్తులు ఆటోలలో ప్రచారం చేసుకుంటూ ప్రజల నుండి లబ్ధి పొందుతున్నారని, దానిద్వారా మా సంస్థకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు షేక్ జమీల గురువారం విలేకరులకు తెలిపారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణానికి చెందిన షేక్ జమీల గురువారం విలేకరులతో మాట్లాడుతూ, గత 2021 వ సంవత్సరం తాను సాయి మదర్ థెరీసా అనాథ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం రిజిస్ట్రేషన్ చేసి ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అప్పటినుండి తాము స్వతహాగానే, కొంతమంది దాతలు సహాయంతో ఆశ్రమాన్ని నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. గత కొన్ని నెలలుగా తమ సంస్థ (ఆశ్రమం) పేరు వినియోగించుకుంటూ తమకు తెలియని కొంతమంది వ్యక్తులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలలో ఆటోలలో ప్రచారం చేసుకుంటూ ప్రజల నుండి (వస్తువు, ధన, ధాన్య, రూపేనా) సహాయ, సహకారాలు పొందుతున్నారని జమీల ఆరోపించారు. వారు ఎవరో తమకు తెలియదని ఆమె అన్నారు. ఆశ్రమం అనుమతి లేకుండా గుర్తుతెలియని వ్యక్తులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రజల మనసులలో ఆశ్రమానికి చెడ్డ పేరు వచ్చేలా వారు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు. ఆ ఆటోలకు, మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదని షేక్ జమీల స్పష్టం చేశారు. అటువంటి వారిపై త్వరలో తాము పోలీస్ స్టేషన్లో కేసు పెట్ట నున్నట్లు జమీల తెలిపారు. తమ సంస్థ పేరు చెప్పుకుంటూ తిరుగుతున్న ఆటోలు కనిపించినట్లయితే 9505152603 నెంబర్ కు ఫోన్ ద్వారా తెలియజేయవలసిందిగా ఆమె కోరారు. ఈ విషయంపై త్వరలో పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు షేక్ జమీల విలేకరులకు తెలిపారు.

## ఘనంగా గణేష్ నిజ్జనం వేడుకలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



వినాయక చవితి పార్వదినాన్ని అత్యంత వైభవంగా బుధవారం నంద్యాల జిల్లా ఆత్మకూరు తాలూకా కొత్తపల్లి మండలం లోని కొక్కెరంచ గ్రామంలో మండపాల్లో తిరుపాటి జంబు లయ్య ఆధ్వర్యములో వివిధ రకాలుగా మరియు వివిధ రంగుల్లోప్రతిష్టించారు.
భక్తి శ్రద్దలతో చిన్నపిల్లలు, యువకులు, వృద్దులు అందరు ఘననాథుడుని అలంకరించి పూజలు చేసి, సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను కన్నులపండుగగా అలరింప చేసాయి. భక్తులకు భోజనాలు, అల్పాహార విందులు ఏర్పాటు చేసారు.ఘనానాథుడు అందరితో పూజలందుకున్నాడు. నిమజ్జనం చేయుటకు ముందు భక్తి శ్రద్దలతో దూప, దీప నైవేద్యలు సమర్పించారు. తరువాత సంప్రదాయంగా నిమజ్జన ఊరేగింపు నిర్వహించటం జరిగింది. చిన్నలు, పెద్దలు అందరు ఉతాహం తోవాయిద్యాలతో పాటల నృత్యాలతో, కేరింతల్లతోఊరేగింపు చేస్తూ భక్తి శ్రద్దలతో జై భోలో గణేశా అంటూ నినాదాలతో గణేష్షునికి వీడ్కోలు పలికారు.నిమజ్జనం కార్యక్రమంలో చంటిగారి శేషన్న. ఉమా మహేశ్వరుడు,జయరాం పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల నిఘానిడలో బస్వాపూర్ గ్రామం:




## సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి సదానందం

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మొత్తం నాలుగు సీసీ కెమెరాలు అందులో ఒకటి సోలార్ సిస్టంతో ఏర్పాటు చేసిన వాటిని ప్రారంభించిన హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్.
బస్వాపూర్ గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు అందులో ఒకటి సోలార్ సిస్టంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామస్తులను అభినందించారు. ఈ సందర్భంగా ఎసిపి సదానందం మాట్లాడుతూ. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోఅన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నచోట నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేస్తారని చెప్పారు. ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా అవసరం మేరకే ఉపయోగించుకోవాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా యువకులు విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు.గ్రామంలో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కాల్ చేసి తెలపాలని సూచించారు.
ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు కోహెడ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

